ఆంధ్రభూమి వినోదవిజ్ఞానసంపుటి

ఆదివారం 13-3-1977

పద్దులు-హృదయాలు

-రాజీవ-

రమణి బాలా ప్రఖ్యాత రచయిత్రి. ఎగ్గర దగ్గరగా ముప్పయి నవలలు వ్రాసింది. అవీ ఆడవాళ్ళ రచనలులా - అంటే వాళ్ళు సాహిత్యం కాదు. అది మాత్రమైన, నీత్రైన, నీసత్రైన, ప్రజా సాహిత్యం: అమెకు బలం, శ్రీశ్రీ అంటే ప్రాణం: రమణి అంటే రమణా అంటే ప్రాణం. రమ-వరసకూ కాదు. నిజమూకాదు - మనసులు కలిసి. భావాలు ఒకటై. మనతలు ముడిపడితే 'అక్కచెల్లెళ్లు' అయ్యారు.

"నువ్వునాకంటే పెద్దదా వ్రాస్తావు రమా!" అని రమను అంటే-

"అలా అనకు అక్కా! నేనింకా చాలా ఎదగాలి!" అంటుంది నమ్రంగా రమ!

రమణి కంటే రమ వయస్సులోనూ అనుభవంలోనూ చాలా చిన్నది.

అర్జోజు రమణి యింటికి రమ తొమ్మిదింటికే వచ్చి కూచుంది. డ్రాయింగు రూము. రమణి సర్దుతూంటే రమకూడా చేయి కలిపింది. ఏ పని చేస్తున్నా రమ కండ్లు వాకిటి గుమ్మం వైపే పోతున్నాయి. చూపులు అటే వెడుతున్నాయి. రమణి. రమనే గమనిస్తుంది, "ఎవరికోసం చెప్మా!" అంటూ తనలోనే ప్రశ్నించుకుంది.

రమణి డైనింగ్ టేబిల్ దగ్గర కుర్చీలు కూడా ఒక్కటొక్కటే తేవడం మొదలు పెట్టింది. నాలుగో కుర్చీ తెస్తూంటే-

"నన్ని కుర్చీలు ఎందుకక్కా! ఎంత మంది వచ్చేది!" అంటూ రమణి చేతుల్లో కుర్చీలాక్కుంది.

"ఎంత మందేమిటి! ఒక్కో రచయిత వెనుక ఎంతమంది పేనులు ఉంటారో-అనిలు వచ్చే వాళ్ళే ఎంత మంది!" అంది రమణి-అ పది మందిలో రమ ఎవరి పేనో అర్థంకాక మొఖం లోకి గుచ్చి చూస్తూ!

"అబ్బ ఎదిమందా! వీళ్ళే పదయితే-వెంట మరో యిరవై ఉంటారేమో! అంది రమ దిగులు పడిపోతూ!

"అంత దిగులెందుకు చెల్లాయ్! - ఇలారా!" అంటూ దగ్గరకు పిలిచి రమ చెవిలో గుసగుసగా - "ఎవరితోనైనా పరిచయం అక్కర్లేదనుకుంటాను - పొరపాటున నా "శ్రీమతి" అన్నానంటే అల్లుకాడి పట్టుకొని "నీవే నా శ్రీవాణి- అని చెప్పరాదూ". అని దులపరించి కాపీ పిన్ను కూడా పోయదు!" అని బోనుబాబు కూచుంటూ- "కాస్త గొంతు తడుపుకోరా!" అన్నాడు దీనంగా రమణీని- సాకత్తు తన సతీమణిని - దీనంగా చూస్తూ!

అంతలోనే రమ తెచ్చిన్న కుర్చీ అక్కడే పడేసి, పడుగెత్తుకుంటూ వచ్చి అక్కడే నిలబడింది. రమణి వెంటనే-

"మీ బాబుకు గొంతు తడపాలంట- కాసిన్ని నీళ్ళు పట్టుకురా రమ! అని రమ లెక్కు- "మన చేతి పిండి తిన్నగ కంటూనా అక్కా!" అంది కంచేలు పడిపోతూ రమ!

"ఏం పరవాలేదు. మొన్నటి పరకు నన్నాడు వారి సిక్కారాడు నిన్నా నాలు పొందిన పీరికి మనచేతి తిండి అమోఘంగా ఉంటుంది. పద." అంటూ హామీ యిచ్చి లాక్కుపోయింది రమణి.

బోనుబాబు రెండు చేతులూ పైకెత్తి "ఇందుకాస్త కాపీసంపమనకూడదోయ్" అన్నాడు మిత్రులతో- తిట్లన్నీ ఇచ్చి బాబు లాగా తానే తనలా- పీ రా ఏంచుకోకూడదూ!-అన్నట్లు!

అప్పటికే తయారుచేసిన కాపీ రమణి నిప్పుతూ ట్రేలో డ్రాయింగు రూమ్‌లోకి వెళ్ళింది. రమ గుండె దడ దడ లాడింది.

ఈ రోజు అతను యిక్కడికి వస్తున్నాడని రమణి, నాలోజుల క్రితం చెప్పినపుడు- ఆనాలోజులా నాలుగు ప్రపంచాల తలలు కన్పించి. నలభై కాళ్ళాల ఉరుములో తేలిపోయింది. నాలుగు వందల కళల స్టాటులు అల్లుకుంది. అందులో ట్రాజడీ. కామెడీ. సస్పెన్స్. సస్పెన్స్ అన్ని పీరియడ్స్‌లా ఉన్నాయి కాని. యిప్పటి పీరియడ్ వచ్చే సరికి మాత్రం జుజ్జుపు తట్టలేదు. రమ ఉక్కిరి బిక్కిరి అవుతుంది.

"రమా- కప్పు యివ్వవా!" రావు. గొంతు ఏర్రావంగా మంద్రంగా-ఆప్యాయంగా!

"రమ!"- తన పేరు ఎంత బాగుందో! కాదు అతని పిలుపులో అంత శ్రావ్యంగా వినిపిస్తుంది. నిజంగా తన పేరుకి ఈ నాటికి- తొక్షణానికి సార్థకతకలిగింది శంకొక సారి. మరొక్కసారి- పిలిస్తే పిలవకూడదూ! ప్లీజ్! గుండె గొంతులో గుమ్మిస్తూంటే చట్టున కప్పు అందుకుని తన వెనుక నున్న రావు ముందుకి చేయి చాచింది రమ. నిగ్గుల పెళ్ళి కూతురిలా తలవంచి నేలచూపులు చూస్తూ! కాని తన గుండె లాగానే సాసర్ మీద కప్పు టకటక మంటూంటే "పీ. పీ. రమణి అక్క లక్ చెప్పనియ్! ఆడిది కొన్ని సమయాల్లోపూలే! లేకపోతే గుండెతో బాటు కాళ్ళూ చేతులూ కూడా ఎలా వణుకు తున్నాయో రావు ముందు! అయినా తన రావు ముందు మాత్రమే యిలా అయ్యింది. మరెవరి ముందూ కాదు-రమ తన బలహీనత తానే సమర్థించుకుంటోంది. లో లోపల!

వణుకుతున్న కాపీకప్పును రమచేతి నుండి తీసుకొని క్రింద పెట్టాడు రావు. రమచేతిని అలాగే పట్టుకొని దగ్గరకు లాగి "రమా!" అన్నాడు-ఏదో గొప్ప రహస్యం చెప్పబోతున్నట్లు నెమ్మదిగా!

కాపీ చల్లారుతుందోయ్!" అన్న లోపలి కేకకు క్రింద పెట్టిన కప్పు తిరిగి తీసుకెళ్లాడు రావు.

కాపీ ట్రే తెచ్చిన రమణి "రమా." అనగానే ముఖంపై వాలి ముఖం దాచుకుంది రమ! అంతవరకూ ఉగ్గబట్టుకున్నట్లు ఏడుపు ఒకటి వచ్చింది.

చేతిలో దొరికిన పెన్నిది అందుకోలేక- వదలుకో లేక-ఏదో ఏదో అలోచన. సమయంలో-రాబందు తన్నుకు పోయి' నట్లు-తనచుట్టూ సంప్రదాయం, మతం, కట్టడి చేసి కాపాడుతున్నట్లు - రమ పెట్టుతూంది.

"ఏ! వాళ్ళకు పిలుపొచ్చుంది! పత్తి వి. సి. పిల్లలా ఏమిటది! ముందు కండ్లు తుడుచుకొని ఆ ట్రే యిచ్చిరా!" అంది రమణి కోపం చేస్తూ!

"అడవాళ్ళంతా కొన్ని యాల్లో చట్టి పూల్స్ ఏమోగాని ఇపు మాత్రం ఫ్రాయిస్తారిపు!" అనుకుంటూ గబగబా కండ్లు తుడుచుకుంది రమ.

"ఇంకా యిర్కుర పారిపడ్డాక పోలేదు!" అని తన కొంగుతో జుత్రం చేసి ట్రేలో కప్పులు సర్ది యిచ్చింది రమణి.

"ఏమిటమ్మా రమా! కండ్లు ఎర్రబడ్డాయి!" అన్నాడు బోనుబాబు-పిలిపిల్లలా ఎప్పుడూ చిరునవ్వులు- చిందే రమ యిలా ఉండమా అని పిస్తుంటాడు!

ఆ వెనుకే వచ్చిన రమణి కల్యాణికి వరాల్లా పుట్టుదున్నట్లు రమకు డిఫెన్స్ లాయరుగా—

"మంచ్చిపడకూడదా! సిగ్గులో కాపుకోపంతో కావచ్చు. ఆవేశంతో కావచ్చు. పగతో కావచ్చు - ప్రేమతో కావచ్చు!" అంది.

"ఇవాళ రేపు గాస్ స్టాలకు కూడా పాగ వస్తుందనుకుంటాను రమణీగారు!" అన్నాడు ఒక కవి.

అదందుకొని- "ఈ పారి మీరపల్లో వంటగదిలో ఆడవాళ్ళకు పోపు డబ్బాల అల్మారాలో బాటు టాయిలెట్ సామాన్లకు ఒకఅర కేటాయించాలని ఉద్యమం చేపతీయండి. అలా జరిపించని పక్షంలో వంట చూసేయవలని వస్తుందని వార్నింగ్ యిచ్చి. పొగలో వంటచేసి ఆ వెంటనే ముఖంకడుక్కొని మిస్తాబు అయితే తప్పు. ఎజ్జనిరయ్యతో. మసి ముఖంలో, మిరపకాయ ఘాటుతో ఉల్లి గడ్డ పొగరుతో..." అంటున్న లోపలి బాబు మాటమధ్యలో-

"రాయి మమ్మాటికీ రాయి!" అంటుకోంది రమణి. అందరూ ఏకగ్రీవంగా నవ్వితే రమణి చిరునవ్వుతో

(మిగతా 4వ పేజీ 1వ కాలంలో)

జనసంఘ్, స్వతంత్రపార్టీల ఆవిర్భావఅంతర్ధానాలు

భారత-పాకిస్తాన్ దేశాల శరణార్థుల పునరావాసంపై కుదిరిన నెహ్రూ-లియాకత్ ఒడంబడిక పట్ల నిరసనగా డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ 1950లో కేంద్రమంత్రి పదవికి రాజీనామా ఇచ్చి భారతీయజనసంఘం స్థాపించారు. భారత రాజకీయాలలో ముస్లింలీగ్‌కు ఏకైక ప్రత్యర్థిగా పనిచేస్తున్న హిందూ మహాసభకు అధ్యక్షుడుగా ఉన్న డాక్టర్ ముఖర్జీ మారుతున్న పరిస్థితుల్లో ఆపార్టీ తీగురుతరమైన బాధ్యతను మోయ జాలదనిచెప్పి 1946లో అనదవిని వదులుకున్నారు. అతడు చేసిన ఈ పనికి హిందూ మహాసభ ఏనాడూ ఆయనను క్షమించలేదు. జాతీయాందోళనలు చేపట్టే శక్తిని కాంగ్రెస్ కోల్పోయిందని, ఆ సంస్థనుండి దూరమైన పోవలిస్తు పార్టీకానీ. కొత్తగా పుట్టిన కిసాన్ మజ్దూర్ పార్టీ కానీ. ఈ బాధ్యతలను స్వీకరించవలేనని ఆలోచనను పూరించటానికే జనసంఘ్ ప్రయత్నిస్తుందని శ్రీ ముఖర్జీ ప్రకటించారు.

హిందూమహాసభనుండి తెగతెంపులు చేసుకొన్న డాక్టర్ ముఖర్జీ, హిందూ మహాసభ, ఆర్. ఎస్. ఎస్. లలో గల తన అనుయాయులను సమీకరించి 1951 జులై 29న కలకత్తాలో పీపుల్సు పార్టీని స్థాపించారు. దీనికి కొద్ది మాసాలకు ముందు పంజాబు, పెప్సూ, హిమాచల్ ప్రదేశ్, ఢిల్లీ ప్రాంతాలలోని కొందరు యువకులు జలంధర్‌లో జనసంఘ్ అనబడే ఒక పార్టీ ఏర్పడినట్లు ప్రకటించారు. ఈ రెండు పార్టీల కలయికతో కొత్తగా ఏర్పడిన జనసంఘ్‌కి డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ అధ్యక్షుడైనాడు.

'భారత సంస్కృతిని పునరుద్ధరించడం' ఈ పార్టీ ముఖ్యోద్దేశ్యం 'ఎట్టసమ్మతం కాని ఆర్. ఎస్. ఎస్. విద్దిగా' ఈ పార్టీని నెహ్రూ లోక్‌సభలో పేర్కొని, దీన్ని పూర్తిగా తుడిచి పేస్తానని బెదరించాడు. ఈ తుడిచిపారేసే మన స్తత్వాన్నే తుడిచి పారేయగలనని డాక్టర్ ముఖర్జీ నెహ్రూపై దెబ్బకు దెబ్బ తీసారు.

జమ్మూ-కాశ్మీర్ రాష్ట్రాన్ని భారత దేశంలో పూర్తిగా విలీనపరిచే వరకు సత్యాగ్రహం సల్పటానికి 1952 డిసెంబరులో జరిగిన తన మొదటి సమావేశంలోనే జనసంఘ్ నిర్ణయించింది. కాశ్మీర్‌లో,జనసంఘ్‌ని బలపరిచే ప్రజా పరిషత్ ఉండనే ఉన్నది. సత్యాగ్రహం సల్పడానికి కాశ్మీర్ వెళ్లిన డాక్టర్ ముఖర్జీ అక్కడే జైల్లో జూన్ 23న తనిపోయారు. ప్రజా పరిషత్ 1964లో జనసంఘ్‌లో విలీనమైంది. డాక్టర్ ముఖర్జీ మరణం జనసంఘ్‌కి తీరనిలోటుగా ఏర్పడింది.

క్రమశిక్షణగల కార్యకర్తలెందరినో జనసంఘ్‌కి డాక్టర్ ముఖర్జీ అందించారు. హిందూ మహాసభతో దీనికి కలిగిన సంబంధాలనుబట్టి యీ పార్టీని అల్పసంఖ్యాకులు మతతత్త్వ పార్టీగా ప్రచారం చేసారు. ఈ సంగతి గుర్తించిన డాక్టర్ ముఖర్జీ ఇది సెక్యులర్ భావాలుగల జాతీయ పార్టీఅని, అల్పసంఖ్యాకులుకూడా ఈ పార్టీలో చేరవచ్చునని విజ్ఞప్తి చేసారు. కానీ హిందూ మహాసభ నాయకులైన శ్రీ గోల్వాల్కర్‌ని అభిమానించేవారు ఈపార్టీలో చాలామందే ఉండిపోయారు డాక్టర్ ముఖర్జీ మరణానంతరం బాబా పుడుపోత్తందాస్ టాండన్‌ని ఈ పార్టీ అధ్యక్షస్థానానికి ఆహ్వానించింది. పార్టీకి అంటుకొన్న మతతత్త్వ మచ్చ చెరిగి పోవాలంటే పార్టీరద్దైపోయి ఇతర రాజకీయ పక్షాలలో కలిసిపోవాలని బాబూజీ సలహాయిచ్చారు, కానీ ఇది జనసంఘ్‌కి అంగీకారంగా ఉండలేదు. సెక్యులర్ సిద్ధాంతాలు, ప్రజా స్వామ్యం పట్ల సముచిత గౌరవం కలిగి ఉండాలని హెచ్చరిస్తూ పార్టీ అధ్యక్షుడైన శ్రీ మూలీచంద్ర శర్మ 1964లో తమ పదవికి రాజీనామా నిచ్చారు. మొదటి సార్వత్రికఎన్నికల్లో జనసంఘ్ పార్లమెంటులో మూడు స్థానాలు లభించగా హిందూ మహాసభకి నాలుగు స్థానాలు లభించాయి. హిందూ మహాసభతో సరిపడని యీ పార్టీ మరి ఎన్నికల వరకు ఎంతోపటిష్ఠంగా ఎదుర్కొని 1957 ఎన్నికల్లో మహాసభను తుడిచి పెట్టి వేసింది.

పాకిస్తాన్ పట్ల కఠిన వైఖరినేగాక జనసంఘ్ అఖండ భారతాన్ని కోరింది. 1962 లో అప్పటి జనసంఘ్ కార్యదర్శియైన కే. శే. దీన్‌దయాల్ ఉపాధ్యాయ అమెరికా ప్రభుత్వ ఆహ్వానంపై ఆ దేశ పర్యటనకు పూనుకొన్నాడు. అమెరికాలో ఆయన ఉండగా అక్కడి ప్రతిపక్ష 'హిందూఇండియా' 'యునైటెడ్‌పాకిస్తాన్' అని అన్నారట. భారతదేశంలో నాలుగున్నర కోట్ల ముస్లిం జనాభా ఉందని చెప్పగా స్వాతంత్ర్యానంతరం కొన్ని రోజులవరకు మీరు మౌంట్ బాటెన్‌ని గవర్నర్‌జనరల్‌గా ఉంచుకోలేదా! అంతమాత్రానికే ఆయన భారతీయుడై పోయాడా! అని ఎదురు ప్రశ్నించారట. ఈ సమస్యకు అఖండ భారత్ ఒక్కటే పరిష్కారమని జనసంఘ్ అభిప్రాయం. భారత పాకిస్తాన్ దేశాలమధ్య శత్రుత్వాన్ని పెంచడమే పనిగా పెట్టుకొని, నిరంతరంపాకిస్తాన్‌కు వైనిక సహాయం చేస్తున్న అమెరికాను సంతోషపెట్టటానికి మనం సెక్యులర్ విధానాన్ని ఎందుకు విడనాడారో మేధావియైన దీన్‌దయాల్ గ్రహించక పోవడం కొంత ఆశ్చర్యం కలిగిస్తుంది.

పాకిస్తాన్‌తో మనకు జరిగినయుద్ధాలలో జనసంఘ్ పాకిస్తాన్‌కు వ్యతిరేకంగా ప్రజల్ని సమీకరించింది. జాతీయ విద్యావిధానానికి జనసంఘ్ ఎంతో ప్రాముఖ్య మిస్తున్నది. నెలకుదిరేదాకా అందరికీ ఉచితవిద్య లభించాలని, యూనివర్సిటీల స్వతంత్ర ప్రతిపత్తిని గౌరవించాలని. అత్యున్నత స్థాయిలోకూడా ప్రాంతీయ భాషలు బోధన భాషలై ఉండాలని, దేశవ్యాప్తంగా హిందీ మీడియం పాఠశాలలు నెలకొల్పాలని కోరుతున్నది. చైనా పాకిస్తాన్‌లను ఉమ్మడి శత్రువుగా భావిస్తున్నది. దురాక్రమణను తిప్పికొట్టటానికి మిత్రదేశాల సహాయం అవసరమంటున్నది. గోహత్యను చట్టరీత్యా నిషేధించాలంటున్నది. పంజాబు, రాజస్థాన్. ఉత్తరప్రదేశ్. మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, కాశ్మీర్, ఢిల్లీలలో బలపడుతున్న జనసంఘ్ ఆంధ్రప్రదేశ్, మైసూరు, కేరళ, గుజరాత్ రాష్ట్రాలలో శైశవావస్థలో ఉన్నది. తమిళనాడు. అస్సాం, పి. డి. పుర. త్రిపుర. గోవాలలో దీని శాఖలు పని చేస్తున్న సూచనలేలేవు.

కాంగ్రెస్‌పార్టీ చీలికలతో జనసంఘ్ సంస్థా కాంగ్రెస్‌ను బలపరిచింది. స్వతంత్రపార్టీ పుట్టుకతో జనసంఘ్ స్వతంత్ర పార్టీలు కలసి పోవాలని కొంత ప్రయత్నం జరిగింది. జనసంఘ్ కున్న క్రమశిక్షణ, స్వతంత్ర పన్ను నిధులతో లాలపడటానికి జరిగిన సంధానలు ఫలించలేదు. స్వతంత్రపార్టీ క్రమశిక్షణా రాహిత్య కలయికకు జనసంఘం అవ్వల్లో ఇష్టపడలేదు. అరవసారి లోక్‌సభకు జరుగనున్న ఎన్నికల్లో కాంగ్రెస్‌ను ఓడించటమే ధ్యేయంగా పెట్టుకొన్న జనతాపార్టీలో జనసంఘ్ భాగస్వామ్యం పంచుకొంటే అడపాతడపా జనసంఘ్ నాయకులుచేసే 'భారతీకరణ', ప్రజలందాలు దేశంలోని అల్పసంఖ్యాకవర్గాలవారికిఅనుమానం. ఈ భారతీకరణ అనేది హైందవీకరణే నేమో అని సందేహం కలిగిస్తున్నది.

(మిగతా 4వ పేజీ 6వ కాలంలో)

డబ్బు సమయం అతివిలువైనవి
దానిని సంరక్షించుటకై

వేడే "రవు" గ్రూపులో
సభ్యులుగా చేరండి

సభ్యత్వం ముగింపు తేది: 18-3-77

ప్రజా తేదీ (తెలుగు సంవత్సరాది) అనగా 20-3-77
సభ్యత్వం పరిమితం!

మీరు చేయవలసిందల్లా రు. 15/-లు చెల్లించి సభ్యులుగా నమోదుకండి. మీకు వెంటనే ఒక అందమైన హ్యాండ్‌బ్యాగ్ ఉచితంగా ఇవ్వబడుతుంది. మరియు పాప్ పుస్తకము కూడా కార్పొరేషన్‌చే నమోదుచేసి ఇవ్వబడుతుంది. తదుపరి 19 నెలలు నెల 1కి రు. 12 లు చొప్పున చెల్లించిన చాలు. తదుపరి నామమాత్రం రు. 10 సర్టిఫికేట్ ఛార్జీలు చెల్లించిన తర్వాత మీరు ఇంకేమీ చెల్లించాల్సిన పని లేదు. అతి అల్పకాలంలో పిలువైన బహుమతులు పొందే అవకాశం వెంటనే పొందగలరు.

మీరు ఎమ్. డి. ట్రాస్ట్ ఏజంటు ద్వారా పంపండి లేదా సంప్రదించండి:

శ్రీ మహావీర్ సేవింగ్ కార్పొరేషన్

రిజిస్టర్డ్ నెం. 871/76-77, మెయిన్‌రోడ్, సూర్యాపేట, హెడ్-ఆఫీసు: కోటి, హైదరాబాదు.

మా బ్రాంచీలు: * గోపాలరెడ్డిరోడు, విజయవాడ. * ఆంధ్రరత్నరోడ్, చీరాల. * జె. పి. ఎన్. రోడ్, వరంగల్.

అన్ని ప్రాంతములలో బ్రాంచీలు ఏజంట్లు కావలెను. వెంటనే సంప్రదించండి.

(B.A.P.)

ఈ జీవితం ఇంక చాలు!

—"ఉమ్మెత్తల"

నాకు నచ్చి-నన్ను మెచ్చిన మిత్రులు యింతదాక గడిచిన నాజీవిత పథంలో చాలా కొద్దిగానే ఉన్నారు. వాళ్ళని వేళ్ళతో లెక్కపెట్టొచ్చు. అలాంటి మిత్రుల్లో అతి ముఖ్యుడు శ్రీనివాస్. మనిషి అందంగాఉంటాడు. అతనిలోని గొప్పవిశేషం-అతన్ని చూసిన అమ్మాయిలు అతన్ని వస్తున ఆరాధించడం! మనిషి బాహ్యంగా ఎంత బలంగా దర్పంగా కనబడుకాదో అంతరంగంలో అంత బలహీనంగా కనిపిస్తాడు. తనకు గాని-తననుంచి యితరులకుగాని ఏదైనా పొరపాటు మనసావాచాకర్మణా ఏదిజరిగినా విలవిల్లాడిపోతాడు, దాన్ని గురించి ఎంతతీవ్రంగా ఆలోచించాలో అంతకన్నా విపరీతంగా ఆలోచించి బాధపడ్డం కొట్టాచ్చినట్లు కన-తేది నాకు. ఎన్నోమార్లు అనేవాడ్ని- "బ్రదర్! ప్రతి చిన్న-పెద్ద దానికి మరి అంతయిదయి పోకూడదు. తప్పుచేయని మానవుడు ఎవరో చెప్పు చూద్దాం! దాతనయితే యిక్కముందులా వాళ్ళదగ్గర ప్రవర్తించకు" అని!

"అవును మూర్తి! అదికరెక్టే! కాని నాకిదోబబ్బుగా మారింది.! ఎంతప్రయత్నించినా పరితం శూన్యంగానేవుంది." అనేవాడు విచారంగా! అతని మాటలు విన్నప్పుడు 'విటీ' అనిపించేది!

స్కూలు ఫైనల్‌దాక మేమిద్దరము ఒకే స్కూల్లో చదువుకున్నాం! అతడు వాత నేను బి.యస్‌సి. చదివేందుకు అతను బి.కాం. చేసేందుకు వెళ్ళడం జరిగిపోయింది. అప్పటినుండి మేము బాహ్యజగత్తుకు దూరంగా ఉన్న మా మధ్య మానసిక అనుబంధం మరింత గట్టిగా ముడిపడింది. మాడిగ్రీలు పూర్తయ్యాక ఉద్యోగాల్లో ఒక్కొక్కరం ఒక్కో-ప్రాంతంలో ఉండడం ఆరంభమైంది. అతరువాత పర్సనల్‌గా మేము కలుసుకోవడం తగ్గి ఉత్తరాల కథన ఎక్కువైంది.

ఒకనాడు అనుకోకుండా అత్యకూడ బస్టాండులో శ్రీనివాస్ కలిసాడు నాకు. మనిషిని చూస్తూనే చాలా ఆశ్చర్యం వేసింది. నాటి శ్రీనివాసుకు నేడు కనిపిస్తున్న శ్రీనివాస్‌కి ఎంతోతేడా కన్పించింది. కళ్ళల్లో అప్పటికాంతి కాని- మాటల్లో అప్పటిచురుకుదనంగాని లేవు. చాలా బక్కచిక్కిపోయాడు కూడా!

"ఏంరోయ్! యిలా మారావు!" అన్నాను. ఎలా మాట్లాడడం ఆరంభించాలో అర్థంకాక!

"ఎప్పుడూ ఒకేమాదిరిగా ఉండటం ఏం బాగుంటుంది! చీకటి-పగలు వస్తుంటేనే దినం బాగుంటుందిగా!" అన్నాడు. అలా అంటుంటే అతడి కంఠ ధ్వనిలో విషాదపు గీతాలు వినిపించినట్లయింది. మళ్ళీ ఏదో జరిగినట్లుంది అనిపించింది. నాకు.

"కవిత్వం కూడా ప్రాక్టీస్ చేస్తున్నట్లుంటే బాగుంది. యింతకీ ఏం జరిగింది" అడిగాను ఎంతో సౌమ్యంగా!

అతను నిట్టూర్చాడు! "పద కాఫీ తాగొద్దాం!" అన్నాడు నా చేయి పట్టుకు! నేను అనుసరించాను.

కుర్మన్న హోటల్ వెళ్ళాం! రెండు కాఫీలకు ఆర్డరిచ్చాడు శ్రీనివాస్! కాఫీలు వచ్చాయి. చెరో కప్పందుకొని కాఫీ 'సిప్' చేస్తుంటే మళ్ళీ అడిగాను నేను—

"శ్రీను! ఏంటి యిలా అయ్యావ్!" అని.

అతని మొహంలో మార్పులొచ్చాయి ఆ ప్రశ్న వినగానే!

(మిగతా 5వ పేజీ 1వ కాలంలో)



భారతదేశంలో చాలమంది పిల్లలలో కాల్షియం కొరత ఉంది

మరి మీ పిల్లలకో కూడానా? మీ పిల్లలకు కావలసిన కాల్షియం పోషణ వారి పళ్ళకూ, ఎముకలకూ లభిస్తోందా అన్నది మీరే చూసి చెప్పగలరు. వారిలో అందరూ రోజుకు చెరో 3 పెద్ద గ్లాసుల పాలు తాగుతున్నారా? లేదు! అయినే వారికి కాల్షియమ్-శాండోజ్ విళ్ళలు తప్పనిసరిగా కావలసిందే.

కాల్షియమ్-శాండోజ్ గట్టిపళ్ళు, దృఢమైన ఎముకలు పెంపొందేందుకు తోడ్పడుతుంది. విటమిన్ సి, డి, బి12లతో బలపరచబడి, రాస్బెర్రీ రుచిగల కాల్షియమ్ శాండోజ్ విళ్ళలు బలే రుచికరమైనవి. పిల్లలు అవంటే ముద్దుగా పడతారు.

కాల్షియమ్-శాండోజ్—ప్రపంచంలో మేలైన కాల్షియమ్ స్పెక్ట్రమ్‌లోని శాండోజ్ వారు రూపొందించినది.



ఈ జీవితం ఇంక చాలు!

(శీర్షిక పేజీ తరువాయి)

కళ్లం ఆలోచిస్తూ నా వైపు చూస్తూండి పోయాడు.

"మూర్తీ! ఏంటో ఈ మద్య చాలా కోర్ కొస్తుంది బయిష్టాన్ను తలచుకుంటుంటే!" అన్నాడు.

ఆ మాటలకు నాకు ఓ వైపు నవ్వు, మరోవైపు నవ్వితే ఏమనుకుంటాడోఅని భయం కలిగాయి. ప్రేమాయణంలో అయితే పడలేదు కదానిపించింది. పిరో చెప్పబోతున్నాడని గ్రహించి అతని వైపు చూచాను.

"ఇలా జరుగుతుందని ఎన్నడూ కలలో కూడా అనుకోలేదు. మూర్తీ" అన్నాడు శ్రీను.

"ఏంజరిగింది అశ్చర్యంగా కళ్ళుపెట్టి అడిగాను నేను.

"ఉ...జీవితంలో చాలా చిత్రాలు జరుగుతుంటాయి. యింత వరకు ఎందరో అమ్మాయిలు నాతో పరిచయం చేసుకోవాలని—పిల్లలే తమ వాడ్గా చేసుకోవాలని ప్రయత్నిస్తుండడం నీకు తెలియని విషయమైతేకాదు కదా! అలాంటి పరిస్థితే యిటీవల ఒకటి కొన్ని రోజుల క్రితం జరిగింది. యింతదాక జయాన్ని పొందుతూ వచ్చాను! యిప్పుడు మాత్రం ఓడిపోయాను" అన్నాడు. అలా అంటుంటే అతని కంఠధ్వనిలో వణుకు లాంటిది వినిపించింది నాకు.

నా అయిడియా కరెక్టనిపించింది. అయినా, నాకు అనిపిస్తుంది. అమ్మాయిల్ని ప్రేమించొచ్చుగాని, పాదస్తులు మాత్రం ప్రేమ వ్యవహారంలో దిగకూడదని. ఎందుకంటే ప్రేమించిన అమ్మాయి తప్పుదారి అతన్ని వ్యతిరేకిస్తేనో—జయిస్ అతని ప్రేమను తిరస్కరిస్తేనో - అనివార్య కారణాలవల్ల వాళ్ళకి పెళ్ళి జరక్కపోతేనో అతను జీవితాంతం నిర్వీర్యం కోల్పోయినట్లు బాధపడ్తూ - దేవదాసులా తయారు కావడం జరుగుతుంది!

"అంటే నీ వెవరినైనా ప్రేమించావా!" అడిగాను వెంటనే.

"అవును బ్రదర్!" అన్నారు శ్రీను, "ఎవర్ని" అడిగాను.

చెప్పాలా, వద్దా అన్నట్లుగా నంజేహంగా చూశాడు - ఏమనుకున్నాడో వెంటనే అన్నాడు—

నేను బాయిగుక తీసుకున్న యింటికి ఎదురుగా ఉన్నయింట్లో ఓ అమ్మాయి ఉంటోంది. చాలా చిత్రంగా ఆమెతో పరిచయం కలిగింది. ఆ తరువాత ఆమె నన్ను ప్రేమించడం—అవి విషయం ఆమె ఒకనాడు ధైర్యంగా చెప్పడం జరిగింది. ఆమాట అతడు ఆ సమయంలో నాకంతా అదోలా అనిపించింది, ఇదివరలోకూడా ఎందరో అలా అన్నారు. కానివాళ్ళకు ఈమెకు మధ్య ఎంతో భేదం కనబడింది. నాకు. నాకు తెలియకుండానే ఆమెఅంటేనాకూ యిష్టం ఏర్పడింది. అవిషయం ఆమెకు చెప్పాను. మనసులు ఒకటయ్యాక... ఇంకేం... అనుకున్నాం! వివాహం చేసుకోవాలనుకున్నాం! వాళ్ళ నాన్నగారికో మాట్లాడమంది. ఆమె. ధైర్యం జేసి ఒకనాడు వాళ్లింటికి వెళ్ళాను. ఆ సమయానికి ఆమె తండ్రి యింట్లోనే ఉన్నారు. మా యిద్దరిమధ్యా విచ్చాపాటి సాగింది కానీపు. చిన్నగా అసలు విషయం బయటకు చెప్పాను. ఆయనపెత్తగానే మాట్లాడాడు. నా కులం-గోత్రం అడిగాడు. చెప్పాను. ఒక్కసారిగా చండశాసనుడయ్యాడు. అంతే! "ఏమైనా తన్నాసువాలాపటికుడివేనోయ్! అడపిల్ల దానికి తెలివిలేకుంటే పిచ్చెమైందోయ్! తడువుకున్నావ్! ఆమాత్రం తెలియదు. మా కులమేక్కడా - మీ దెక్కడా!" అంటూ ఒకటే ఎగరడం ప్రారంభించాడు.

"ఇంకే! వాళ్ళదే కులమట!" అడిగాను మధ్యలో!

"క్రామ్మలు!" అన్నాడు,

"తరువాత!" మళ్ళీ అన్నాను.

"ఇంకేముంది. నాకు చాలా బాధ వేసింది. ఆయనతో ఎంతో నిదానంగా వత్తుచెప్పేధోరణిలోమాట్లాడాను మతాంతరవివాహాలు జరుగుతున్న ఈకాలంలో యింకాకులాలంటూ యిలాంటి వాదనప్పుడు అలోచిస్తున్నారని... మనుష్యుల్ని ఏమి చెయ్యకండి...మా యిద్దర్నీ ఒకయింటి వాళ్ళనుచేసినిర్వీర్యంచేయమని ఎంతగానో ప్రాధేయపడ్డాను. లాభంలేక పోయింది. ఆమె కూడా ఎంతగానో వ్యధచెందింది. నాకిక అశ్చర్య ఉండకుండాయిష్టంలేక ఈమధ్య ట్రాన్స్ఫర్ చేయించుకున్నాను" అన్నాడు. తలదించుకొని ముందున్న బాకీపుస్తకపుకాగితాన్ని గుండ్రంగా తిప్పుతూ!

"ఇంకే ఆమెపేరు ...ఇంకాఅలాగే ఉందా? పెళ్ళయిందా? అడిగాను.

"రూపానికే - మనస్సుకి తగ్గపేరు నిర్మల! ఈ మధ్యే పెళ్ళయిందని విన్నాను". అన్నాడు కళ్ళల్లో నీళ్ళు నుళ్ళు తిరుగుతుంటేను.

అతని అవస్థకు నాకు బాధవేసింది. "పాపం! ఎంత గాఢప్రేమ అనిపించింది." ఆ క్షణంలైల - మజ్నూలు గుర్తొచ్చారు.

ఆ తరువాత సానుభూతి వాక్యాలు నాలుగేవో పలికి అక్కడినుండి బయల్దేరాను నేను ఆలోచనే అతను బలవంతం చేసి రెండ్రోజులు ఉండమన్నా వెలవు లేక పోవడాన వెళ్ళవచ్చాను నేను.

నాలుగయిదు రోజులు గడిచాయి. ఆనాడు శ్రీనివాస్ నుండి జాబువచ్చింది! జాబు చదివాక గుండెలు గుబేలు మన్నాయినాకు, కాళ్లుచేతులు చల్లబడ్డట్టయింది. నిజంగా యిలా జరుగుతుందా! అనిపించింది. అనుకోకుండా నాదృష్టి శ్రీనివాస్ వ్రాసిన జాబు మీది అక్షరాల మీద పడింది. మళ్ళీ చదువాలనిపించిందంతా! అక్షరాలను అనుసరింద సాగింది దృష్టి.

"డియర్ మూర్తీ!

నమస్తే! అనుకోకుండా నీవు యిక్కడి కలవడం నాకు ఎంతగానో ఆనందం కలిగించిందనే చెప్పొచ్చు కాని, వచ్చి అప్పుడే బస్సెక్కడం కొంత నిరుత్సాహాన్నే కలిగించింది. మూర్తీ! నీతో విషయం చెప్పాక అక్షణం ఏదో భారం దించుకున్నట్లయింది. కాని రూంకు వెళ్ళగానే, గత స్మృతులు జ్ఞప్తికి వచ్చి నాలో అల్లకల్లోలం చెలరేగింది. మనస్సు నిగ్రహించుకో ప్రయత్నించి ఏ వ్యాపకాన్ని సృష్టించుకొన్నా మాయిద్దరి మధ్యా జరిగిన వ్రాతలు (ఆమె వ్రాసిన జాబులు నీకు చూపించాలనుకున్నా కాని, ఆ అవకాశం లేక పోయింది), సంభాషణలు అన్నీ స్మృతిలో మెదిలి మనసును కలవరపెట్టి సేగాయి. నాకోసలేదేహం! జీవితం జీవితానికి అంటి పెట్టుకున్న ఈ జీవనం దేన్ని సాధించేందుకు భ్రమణం చెందాలి! పీడిస్తున్న ఆర్థికం(ఉద్యోగందొరికిందనేకానిఇంకా ఆర్థిక యిబ్బందులు అలాగే ఉన్నాయి). అలసిపోతున్న శరీరం, వేధిస్తున్న యవ్వనం, వారిస్తున్నవివేకము, రందురంగుల ప్రపంచము. వేధిస్తున్న సమస్యలు, గమ్యంలేని ఆదర్శాలు దేన్ని ఉద్ధరించడానికి మూర్తీ! 'సీరూ' (నిర్మల్) ఈ హక్కు యిస్తులేదు మూర్తీ. ప్రేమించాను అని డియర్ (నిర్మల్)అని వ్రాయ అర్థింపునకు ఈ రాతి గుండె ఒక్కసారైనా కరుగుతేనా! ఎప్పుడూ నాతనివ్యక్త్. దాన్ని ఉజ్జ్వలం చేయాలనే తలంపే నాకుండింది. నిర్మలను గురించి ఆలోచించే వాడిని కాని, స్థిరమైన నిర్ణయం ఎప్పుడూ చేయలేక పోయేవాడిని. కారణం. రోజారోజుకూ అల్లుకుపోతున్న సమస్యలు, ఆర్థికంగా ఓదారి కొచ్చినానడక దారిలో పడించనుకుంటున్న స్థితిలో చెల్లాయి అస్సీ పోగొట్టుకొని ఇంటికి రావడం, మూర్తీ! చెయ్యాలను కొన్నది చేయలేక పోవటం - చెప్పాలనుకున్నది చెప్పలేక పోవటం—నా బాధ కాని తనం! మూర్తీ! జరుగాలనుకున్నది జరుగకపోవడం, వ్యతిరైస్మృతులుగా మిగిలిపోవటం ఏంటో! అంతా అస్మగోచరం!

రెండు వందల కోట్ల ఈ మానవ చరిత్ర ఎన్నెన్నో చెపుతున్నా మిగిలిపోతున్నాయి మనసెరెస్తా!! ఏం చేయడం? రాణీ (నిర్మల్ చెల్లెలు జ్ఞాపకముందనుకుంటా ఫోటో!) పెళ్ళయిపోయి, 'సీరూ', మిగిలిపోయిందంటే (నీవు రాకముందు ఆమెకు మేరేజి కాలేదని తెలియుండింది) ఎందుకో మనస్సులో ఆ తడుక్కు తడుక్కుమనేది. గమ్యంలేని తరువాత ఓ క్రొత్త సూట్‌కేసుకొని చక్కగా "మ...పురం వెళ్ళి" పడ్డాయ్ 'సీరూ!' నీ జీవితానికి దేనుంటాను లోపుగా అనలను కునేవాడిని. నా ఎదపైవాలిన 'సీరూ' కంటినీరుతుడుస్తూ "ఏ! అలా పీడవస్తావ్? జీవితంలో ఎంతో సాధించావు. ఈనాడు లేలపొతావా?" అని ఓదార్చాలనుకునే వాడిని. ఎన్నెన్నో కలలు. ఊహలుకన్నాను, అవన్నీనిన్ను వెక్కిరించవచ్చనిపిస్తుంది అనుకోలేదు మూర్తీ! ఈరోజు నేను ఎవ్వరిని తిట్టుకోను! పరిచయం కలిగించిన 'దేణు'ని తిట్టుకోనామరిచిపోలేనిఅనురాగబంధాన్ని సృష్టించిన 'సీరూ'ను తిట్టుకోనా? ఏంచేయమంటావుచెప్పుమూర్తీ!యిపుడు. హృదయాన్ని చీల్చే ఈనిట్టూర్పులకు నేనుగా సృష్టించుకున్న ఈ పిలయానికి పరిష్కారంచక్కదిదుందనిపెతుకోనా? అయినా ఇంకెక్కడి పరిష్కారం మూర్తీ! అంతా జరిగిపోయింది! మిగిలిపోయింది ఎప్పుడూ-మరెప్పుడూ మరువలేని స్మృతి! పెద్దవాళ్ళు పెళ్ళికి ఎందుకు తొందర పెడతారో యిప్పుడు అర్థమవుతుందిమూర్తీ! నేను వదకొండవ తరగతి చదువుతున్నప్పుడే నా వివాహం చేయాలనుకున్నారు. అది జరిగి ఉండివుంటే కొన్ని సమస్యలు వచ్చేవేమో కాని, యిలాంటి బాధ మాత్రం ఉండక పోయేది! 'సీరూ' నాకెందుకు మిగిల్చావు తుస్మృతిని అని ప్రశ్నించుకోక మానను! భవిష్యత్తు ఏంటో మూర్తీ! కడుపులో ఈ మంట ఏం చేసినా తగ్గటం లేదు. మజ్జిగ రెండు గ్లాసులు తాగినా ఈ మంట ఏమిటో తగ్గటం లేదు. వచ్చినా రాత్రి ఏ రెండింటికో—మూడింటికో! ఏంటో ఎన్ని రోజులు యిలా ఉంటుందో మూర్తీ! నేను పొరపాటు చేసాను, మూర్తీ! నా జీవితం చెపుతుంది, దేనికి అప్‌సెట్ కావని, కాని, ఈ విషయం యింత [illegible] పీడిస్తుంది ఎందుకు మూర్తీ! నాకు తెలిసినంత వరకు ఎవ్వరికీ అన్యాయం చేయలేదు. మరి నాకెందుకింత శిక్ష! అయినా దేంట్లో తృప్తి కలిగిందని దీంట్లో కలగాలి!, 'లత' చెప్పినట్లు జీవితాన్ని ప్రతి క్షణం అనుభవించాలెమో! అందు బాటులో ఉన్న సుఖాలువదులుకొని పాపపుణ్యాలు బేరీజు వేసుకుంటూ జీవితంలో ఎన్నో తియ్యు తియ్యటి స్మృతులను పోగొట్టుకున్నాను. అవన్నీ జరిగి ఉంటే ఈ రోజు ఇంకా చేధించేవేమోకాని ఒక సత్యం మాత్రం ఊహించ గలను, ఆ అనుభవాలలో ఇదొకటిగా మిగిలిపోయేది! "వాడుకొని మర్చిపో!" అనే ప్రకృతిలో పెరిగి ఉంటే బాగుండు నేమోననిపిస్తుంది. సాంప్రదాయము, మంచీ, చెడు సంపాదించి పెట్టింది సన్యాసం—సంస్కారం—సభ్యత — ముందు చూపు ఇచ్చింది, ఒక పెద్ద బహుమానం. హు! జీవితానికి సర్వితనం ఎన్నోరకాలు కదా మూర్తీ!

సాగే జీవితపు ఊహలు గమ్యం చేరిన తరువాత నిజాలవుతాయనుకున్నాను. కాని జీవితాంతం మిగిలింది చెదరని ఓ చిహ్నము. ఏనాటికైనా నా హృదయపు అలసటను చేవ తీర్చే శక్తి ఒక్క ఆ ఒడిలోనే ఉంటుందనే వాడిని. ఆ రోజు రేపొస్తుందనే నా ఊహ మరో వైపు లేకుండా చేసింది. 'సీరూ' ఏనాటికైనా వస్తుంది నేనలని పోయాను 'శ్రీ' అంటుంది అని ఏదేమైనా అనుకొనేవాడిని. నిర్మల్ సంపాదించిన స్థానం మరెంతో మంది సంపాదించాలనుకున్నారు. కాని ఎవ్వరికీ యివ్వలేక పోయాను (నిర్మల్‌కు తప్ప)! పైగా ఒకటి రెండు చోట్ల అవమానాల్లాంటివి చేసాను కూడా! కారణం నిర్మల లాంటి ప్రత్యేకత లేకపోవడం! ఆ స్మృతులు నన్ను వీడక పోవడం! అదర్శాన్ని పంకిలంగా మార్చాలనే ఇష్టం లేక పోవడం, రెండు-మూడు నెల్లక్రితం ఆత్మత్యమ్ చెప్పింది నిర్మల పెళ్ళి కాలేదని. మరి యింతలోనే ఎపుడు ఆమె పెళ్ళి జరిగిందో!

జరిగి పోయిన దానిని గురించి ఏమాలోచిస్తావు అని మనస్సు అప్పుడప్పుడు అంటుంది మూర్తీ! కాని ఆదే తిరిగి ఓ నిర్వచనం లేని బాధను సృష్టిస్తుంది! ఏం చెయ్యమంటావు? "జబ్ ప్యార్ కిసీసే హోతహై" సినిమాలో ఒక పాట ఉంది—"హా నాల్ ఏహ్‌లేమురెఖ్ తుమ్ సె ప్యార్ థా," ఆక్ మీహై బెర్ కర్ బీ రహేంగా పాట చాలా బాగుంది కదూ మూర్తీ. ఇలాటివి ఇంకెన్నో ఈ గుండెలో! సంతోషించ వలసిన విషయ మేమంటే వానుండి ఇలాంటి జ్ఞాపకాలే తప్ప ఇంకొక తప్పు చేయిస్తేరం చేయలేదు. అలా జరిగి ఉంటే జరిగిపోయినదానికి నా అంతరాత్మ ఈరోజు నిలేసి ఉండేది. దాన్ని అదిమే శక్తిగాని, మరో బలం గాని నాకు ఉండక పోయేది. అసలు ఇంతవరకు 'సీరూ' ఒకరి సొత్తు అయ్యేంత వరకు ఉండే వాణ్ణే కాను అదిమాత్రం సత్యం.

మూర్తీ! మనస్సు ఏమయినా మార్పు సృష్టిస్తుందేమోని నాలుగురోజుల నుండి ప్రయత్నిస్తున్నాను. ఉహు! దానిలో మార్పులేదు. రాదు! చుట్టూ అలుముకున్న ఈ చీకట్లో రెక్కలు తెగిన పక్షిలా గిజగిజ లాడు తుండడం నేను సహించలేక పోతున్నాను. ఆ బాధను నేను భరించలేక పోతున్నాను. శూన్యంలా కనిపిస్తున్న భవిష్యత్‌లో యింకా వయసినిండడం నాకు భాధనయ్యే వనికాదు, ప్రతిక్షణం ఏదో నన్ను పరిహసిస్తున్నట్లు—ఎవరో నన్ను అనంత దూరంలో నిలబడి చేయి అందించబోతూ నిలుస్తున్నట్లు అనిపిస్తుంది...ఈ జీవితం యింక చాలు!

నాకొరకు నీవు కలవర పడడం—ప్రాణం పోయినందుకు బాధపడడంకాని జరుగకూడదు. మనసులోని ఆవేదన మంచి మనసుగల నీకు వ్రాయించే వరకు పోరాటం సలిపింది. చివరకు నెగ్గింది! టేబుల్ మీదున్న స్లీపింగ్ టాబ్‌లెట్స్ ఆహ్వానం అందిస్తుంటే మనసు పరుగులు పెడుతుంది! మళ్ళీ జన్మఉంటే 'సీరూ'ను తప్పకుండా అందుకోవాలి! నిన్ను కలవనుకోవాలి! సెలవ్!

ఇట్లు
నీ ప్రియమిత్రుడు
శ్రీను

చివరి వాక్యాలు చదువుతుంటే నా ఒళ్ళు జలదరించింది.

"భగవాన్! అతన్ని రక్షించు" అనుకున్నాను మనసులో!

వెంటనే శ్రీనివాస్ దగ్గరకు వెళ్ళాలనిపించింది.

ఆఫీసు పనితో ఓరోజు ఆలస్యమైంది. తరువాత రోజు వెళ్ళాను. శ్రీనివాస్ తల్లి దండ్రులు వచ్చి వాళ్ళ స్వంతఊరికి వెళ్ళమని వెళ్ళారని తెలిసింది. ఆఫీసు వెళ్ళి వివరిస్తే!

అక్కడినుండి బస్టాండ్ అయ్యవారిపల్లె చేరాను. అది వాళ్ళ స్వగ్రామం! వాళ్ళింటి తెల్పాను నేరుగా!

నన్ను చూస్తూనే శ్రీను వాళ్ళమ్మ బిరికొంగుతో తన కన్నీళ్ళు తుడుచుకుంది. పరిస్థితి అగమ్యగోచరంగా అనిపించింది. టేబుల్ వ్రాసినట్లుగా టాబ్‌లెట్స్ మింగి...అలోచించ లేక పోయాను.

"పిన్నమ్మా! శ్రీని ఎక్కడా?' అడిగాను ఆమె ముందు నడుస్తుంటే నేనూ మౌనముగా అనుసరించాను. ప్రక్క గదిలో మంచంపీద పడుకున్న శ్రీనివాస్ పిన్నరకు తీసికెళ్ళింది. ఎదపరకు దుప్పట్ కప్పి ఉంది. ఆమె వెంటనే బయట కెళ్ళింది.

నేనూ-శ్రీనూ మిగిలాం!

ఆలస్యి పిలిచాను. చిన్నగా కండ్లు తెరచి చూచాడు నన్ను.

"ఏం! ఎలా ఉందారోగ్యం" అడిగాను ఆదుర్దాగా!

సీరసంగా నవ్వాడు శ్రీను.

"చాలా శ్రమతో వచ్చినట్టున్నావు... నిన్ను కలిసాను కాని, సీరూను చూడ్డానికి పోతున్నాను. పిరికివాడివైన నాకొరకు సీరింతగా కష్టపడి రావడం చిత్రంగా ఉంది!... చావాలనుకున్నాను. కాని మృత్యుదేవతకింకా జాలి కలుగలేదులా ఉంది...మరేం పర్వాలేదట. డాక్టర్ చెప్పాడు...ఈ జీవితం ఇంక చాలు—అనుకుంటే. ఉ...తుకోరికకూడా నెరవేరలేదు బ్రదర్!" చిన్నగా కండ్లు మూసుకుంటూ అన్నాడు శ్రీను.

ఏం మాట్లాడాలో - ఎలామాట్లాడాలో అర్థంకాక, చిత్రముగా మాట్లాడుతున్న అతన్ని చూస్తూండి పోవటంతప్ప మరేం బోధపళ్ళేదు నాకు.

ఎంతో చిన్నదైన జీవితాన్ని అర్థం చేసుకొని అనుభవించే అర్హతకూడా కొందరికుండదేమో అనిపించింది.

పూర్తి యౌవనమును అనుభవించుటకు పురుష సుఖ వ్యాధులలో దీర్ఘకాలమునకు వంగల అఖిల భారత ప్రఖ్యాతి గాంచిన

డా. రాజా (Govt Regd. [illegible])

తో చుడు. పీరు నరములు బలపరిచి, [illegible] పురుషుల వ్యాధులను శస్త్రచికిత్సలు లేకుండా అధునిక ఎడ్యుత్ పరికరముల తోను చికిత్స చేయబడును మరియు సర్వ సారీ రూపిగా చెప్పబడుచున్నవి. పీరి చికిత్స వలన మీకు త్వరితగతిని శాశ్వతారోగ్యం, యౌవనము కలుగును. సమయము ఉదయము 8 నుండి సాయంత్రము 9 గంటల వరకు.

రాజా డిస్పెన్సరీ
పోస్ట్ : 52510
స్టేషన్‌రోడ్, కాచిగూడ, ప్రభాకర్‌టాకీస్ పక్క
హైదరాబాద్ - 500027

(Khan & Sons)

స్టాకిస్టులు కావలెను
ఆంధ్రప్రదేశ్ అంతటా అతి గొప్పగా అమ్ముడుపోయే
"ఫ్లో" డిటర్జెంట్ పౌడరుకు మరియు సబ్బులకు
* నాణ్యమైన రకం * ఆకర్షణీయమైన కవరులో పొందిక * సరసమైన ధరలు
వ్యాపార వివరాలకు క్రిందివారిని సంప్రదించండి :
కోరమండల్ మార్కెటింగ్ ఏజన్సీస్ (ప్రై) లిమిటెడ్
15-1-508/A, 16-17, ఆబిడ్స్‌మార్కెట్, బర్కత్‌పురా,
హైదరాబాద్-500012. ఫోన్ నంబరు: 43040.

లాసా
స్పెషల్ టీ
లంసా
చాకొలెట్ టీ
ఒకసారి ప్రయత్నించి మరి చూడండి మళ్ళీ వదలిపెట్టరు
నీలగిరి టీ ఎంపోరియం
మోజంజాహీ మార్కెట్, హైదరాబాద్

ఫోన్‌భాగాలు



క్రొత్త జాబితాలకు వ్రాయండి:
లియోఫోన్ టాకింగ్ మెషిన్ కంపెనీ
48, గాంధీరోడ్ అహమదాబాద్-1

Phone: 62986



JAGRUTI
ROLLING SHUTTERS
1-7-152/2, BAKARAM, HYD-48

గ్లాక్సో వారు
మల్లాసా కుటుంబానికి
యిచ్చే కానుక
ఉచితం

గ్లాక్సోస్-డి®

ఈ క్రింది కూపన్ పూర్తిచేయండి. మా పూర్తి పేరు, ఎడ్రసు వ్రాయండి. చిన్న కుటుంబంపేరున జాబాలను ఒక్క వాక్యంలో పూర్తిచేయండి. మీరు అన్నదే కొన్ని 400 గ్రాముల గ్లాక్సోస్-డి ప్యాక్ యొక్క శక్తిగాన్ని చెంచా కూపన్‌తో పనా దుకాణదారునికి అప్పండి. 400 గ్రాముల ప్యాక్ ఖరీదులో రూ. 1/- తగ్గించమని తీసుకోగలరు.

అప్పటికప్పుడే లభించే లాభం. వీటి చూడవలసిన పనిలేదు. పోస్టేజీ పనిలేదు. గ్లాక్సోవారు 'మల్లాసా కుటుంబానికి'ఇచ్చే కానుక యొక్క లాభంపొందండి. గ్లాక్సోస్-డి తక్షణ శక్తిని సమకూర్చుతుంది. అది మీకూ, మా కుటుంబానికి కూడా మేలైనదే—మానసికంగానూ, శారీరకంగానూ అది పెంపొందిస్తుంది.

400 గ్రాముల ప్యాక్ కొన్నప్పుడు

ఇక్కడ చింపండి

మా పేరు.....
మా వయస్సు.....
.....
ఈ వాక్యం పూర్తిచేయండి (పి శాతలోనైనా సరే) నన్ను కుటుంబాలు మల్లాసకి పంపుతుంది.....
.....
.....
.....
తేదీ.....
తేదీ తపాలు,
మీరు 400 గ్రాముల గ్లాక్సోస్-డి ప్యాక్ (పాత లేక కొత్త తక్కువైనా సరే) కొన్న పక్షంలోనైనా సరే తగ్గింపు రూ. 1/- తగ్గించబడ్డాక. అంటే పైనివాటా మాత్రం పక్కన పూర్తి చేయకండి.
మీరు అప్పుడు ప్యాక్‌పై గ్లాక్సోస్-డి పేరుగల పైకాగితాన్ని చింపి దానితోపాటు మీ పేరు తెలుగు ప్రింట్ గల, కూపన్ అతనికి మా చేర్చి పంపించండి అన్నదే. మేము రూ. 1/- తోపాటు కూపన్ అప్పుడే 26 పైసలు తక్కి చెప్తాము.
శుభాకాంక్షలతో, 'AR'
ఫ్యామిలీ ప్రొడక్ట్స్ డివిజన్
గ్లాక్సో లేబొరేటరీస్ (ఇండియా) లిమిటెడ్

ఆకర్షణకు! గ్లాక్సో వారు "మల్లాసా కుటుంబానికి" యిచ్చే కానుక అందుకోండి
ఏప్రిల్ 15, 1977
మరే ఉపయోగం లేదు

MAPP/JCDP/764 TEL

అనార్కలీ సూటింగ్
మీకు స్వాగత మివ్వటానికి ఎల్లప్పుడూ సంసిద్ధమే.
మిల్లుల ఆమోదిత షో రూములు :

మనోజ్
4-2-4, రాష్ట్రపతిరోడ్, సికింద్రాబాద్
* * *
డీలక్స్ టెక్స్‌టోరియమ్
5-8-658/3, బృందావన్ బిల్డింగ్, ఆబిడ్‌సర్కిల్, హైదరాబాద్
* * *
జియాజీ ప్యాలస్
గ్రామర్‌స్కూల్ ఎదుట, గచిబౌండ్రీ, హైదరాబాద్
* * *
అనూరాధ టెక్స్‌టైల్స్
21-1-1116 వర్మర్‌స్ట్రీట్, హైదరాబాద్-2
* * *
అనిల్
4వ సందు, అరండల్‌పేట, గుంటూరు-2
* * *
కల్పలత
రైల్వేస్టేషన్‌రోడ్, అనంతపూర్

వస్త్రలత
మెయిన్‌రోడ్ కాకినాడ
* * *
కచ్చి క్లాత్ ఎంపోరియమ్
ఓల్డ్‌గంజ్, టపర్‌ద్వార, మహబూబ్‌నగర్
* * *
మోతుపల్లి బ్రదర్స్
మెయిన్‌రోడ్, కీమపరం
* * *
గుబ్బా రామచంద్రయ్య
జడ్చెర్ల, జిల్లా: మహబూబ్‌నగర్.
* * *
రాజశ్రీ
128, మెయిన్‌రోడ్, విశాఖపట్నం
* * *
ఆంధ్రా క్లాత్ సెంటర్
మెయిన్‌రోడ్, విజయనగరము-1

శ్రీరామా
జవహర్‌రోడ్, నిజామాబాద్
* * *
ప్రియదర్శిని
టోపరోడ్, గాంధీచౌక్ తెనాలి-2
* * *
పీసన్స్
మెయిన్‌రోడ్, రాజమండ్రి
* * *
సంధ్యా ప్రియదర్శిని
మెయిన్ బజార్, పోస్టు పేలూరు
జిల్లా: పశ్చిమగోదావరి
* * *
ఆమోదిత రిటైల్ కాటన్ కౌంటర్

సరహారి శెట్టి, సీతారామయ్య
ఎం.జి. రోడ్ జయపూర్
జిల్లా: కోరాపుట్ ఒరిస్సా
* * *
మిల్లుల ఆమోదిత షోరూమ్‌లు
ఆర్. కేశవదాస్ రామకృష్ణ కంపెనీ
పి. ఒ. బైంసా (అం.ప్ర.)

మీ అభిరుచికి అనుగుణమైన జిమాజీ పెరీన్ సూటింగ్, షర్టింగ్ మరియు 100% కాటన్ ఫ్యాబ్రిక్స్, సరికొత్త రంగులు మరియు ఆధునిక డిజైనుల భండారం.....నేడే వీచ్చేయండి.

ఒగ్గుకథకుడు చుక్కా సత్తయ్య

"జనపదం" పుట్టిననాడే "జానపద" కళారూపం పుట్టివుంటుంది. జానపదుడు వినోదం కోసం అనాదినుంచి ఏదో ఒక కళను ఆశ్రయిస్తూ దానిని పోషిస్తూ వచ్చినాడు. కాబట్టే కొన్ని శతాబ్దాల నుంచీ లాక్షణికులచే ఉపేక్షింపబడినప్పటికీ దూషింపబడినప్పటికీ అవి వాని రూపాన్ని నిలబెట్టుకుంటూ నేటికీ జాతిగుండెలను దోచుకుంటూనే వున్నవి. తెలుగు సాహిత్య చరిత్రలో పాల్కురికి సోమనాథుడంతటివాడు వెన్నెల పాటలు, రోకటి పాటలు, తుమ్మెదపదములు అదిగాగల కొన్ని జానపద గీతికలను పేర్కొన్నాడే తప్ప వానిని కావ్యస్థంచేసేటంతగా ముందుకు పోలేదు. అయినా ఆయన రచనకు గైకొన్న ద్విపదలోనే ఏకొంతైనా జానపద పరిమళాన్ని చూపించాడు. పిన్నకొండ పల్లభరాయడు (శ్రీనాథుడు) శ్రీనాథిరాచంలో అనేక జానపద కళలను ప్రస్తావించాడు. తంజావూరాంధ్ర సాహిత్య యుగం వరకు జానపద సాహిత్యం అభివృద్ధి చేయబడిందని తెలుస్తున్నది. ఆకాలంలోనే ఉదయించిన యక్షగానం తదువాత వచ్చిన అనేక జానపదకళారూపాల అభివృద్ధికి పునాది వేసిందని చెప్పవచ్చు. ఈనాడు జానపదగేయాలు, కళలు ఎంతో ప్రోత్సహింప బడుతున్నవి. జానపద సాహిత్యం మీద విస్తృత పరిశోధనలే జరుపబడుతున్నవి. తెలంగాణంలో కొన్ని శతాబ్దాల నుంచి బుర్రకథ, ఒగ్గుకథ, తందానపాట, తోలుబొమ్మలాట, పీటిభాగవతులు వంటి కళలు జానపదులచే పోషింపబడుతూవస్తున్నవి. వీనిలో ఈ ప్రాంతంలోని యాదవులు (గొల్లలు-కురుమలు) వృత్తిగా చేసుకొన్న కళారూపాలలో ఒగ్గుకథ చెప్పుకోదగింది. సుమారు మూడు దశాబ్దాల నుంచి ఈ ఒగ్గుకథను దేశమంతటా చెప్పి దీనికొక ప్రత్యేకతను సంతరించిపెట్టిన కళాకోవిదుడు

లింగంపల్లి రామచంద్ర

శ్రీచుక్కా సత్తయ్య. శ్రీసత్తయ్య జనగామ తాలూకాలోని మాజీక్యపురంలో జన్మించాడు. ఆయన వయస్సు నలుబది పట్పరాలు. ఒగ్గుకథలో ఆయన ప్రధాన కథకుడుగావుంటారు. చిన్నం నికపతి వంతగాడు. మరికొక్క చంద్రయ్య దోలువాద్యగాడు. బుగ్గ మల్లయ్య తాళం వేస్తాడు. ఈనలుగురు గలబృందంతో అనేకచోట్ల ఒగ్గుకథ ప్రదర్శనలిచ్చి ఈ కళారూపాన్ని పట్నం నుంచి ఢిల్లీవరకు కొంపోయారు. ఈ విద్య ఆయనకు వారసత్వం వలన సంక్రమించినది. ఆయన తండ్రియైన అగయ్య కూడా జనాన్ని ఉర్రూతలూగించగలిగిన కథకులైనట. తండ్రి సరసన నేర్చుకొన్న కళలో పరిణతిని సాధించి శ్రీ సత్తయ్య 14వ తేటనుండే స్వయముగా కథలు చెప్పుట ప్రారంభించారు. ఈ కథలో ఆయన కథకు సంబంధించిన అనేక పాత్రలు దరిస్తూ సందర్భోచితంగా తన ఆహార్యాన్ని మారుస్తూ కమ్మని కంఠంతో కథాగానం చేస్తుంటారు. ఆయనకు సహాయకులుగా నున్న వాయిద్యగాళ్ళు ఆ ప్రదర్శనలో ఆయనకు అనుకూలంగా సహకరిస్తూ వుంటారు. ఆయన చెప్పేకథలు హరిశ్చంద్ర, పార్వతి పరీక్ష, కార్తవీర్యార్జునుడు మొదలైన పౌరాణిక గాథలు. పీరన్నకథ, పల్లమ్మకథ, ఎల్లమ్మకథ, హట్నరోనికథ మొదలైన జానపదకథలు ఇతివృత్తాలుగావుంటాయి. ఆయన రాష్ట్రసంగీత నాటక అకాడమీ ద్వారా నిర్వహింపబడిన అనేక కార్యక్రమాలలో ప్రదర్శన లిచ్చారు. వరంగల్లులో 1974 డిసెంబరులో నిర్వహింపబడిన అఖిలభారత తెలుగు వారోత్సవాలలోనూ, అనంతపురం పీఠినాటక సదస్సులోనూ, మరియు ఢిల్లీలో జరిగిన అఖిల భారత జానపద కళానాటకోత్సవాలలోనూ తమ ప్రదర్శనలిచ్చి ప్రశంసల నందుకున్నారు. రెండేళ్ళ క్రితం జరిగిన ప్రపంచ తెలుగు మహాసభల ముగింపు సమారోహాలలో, ఆంధ్రప్రదేశ్ కెలిపిజన్ ప్రారంభ ప్రసార సమారంభంలో పాల్గొని అనేకలప్రశంసలను పొందారు. అఖిలభారతకెలిపిజన్ అవార్డు పంక్షన్ సందర్భమున ఆంధ్రదేశంనుంచి పాల్గొని 20-3-76న ఢిల్లీ విజ్ఞాన భవన్‌లో ఒగ్గుకథను ప్రదర్శించారు. ఆసందర్భంగా ఆయన వివిధ రాష్ట్రాల ప్రజలచే ప్రశంసింపబడడం మన తెలుగువారికి గర్వకారణం. వరంగల్లులో నిర్వహింపబడిన ఆం